మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

# టీబీ పరీక్షల సంఖ్య పెంచాలి

**టీబి రోగులకు చేయుతనివ్వాలి : సమీక్షలో మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ;** క్షయవ్యాధి పరీక్షల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీబి రోగులకు చేయూతనివ్వడం, టీబిపై అవగాహన కల్పించడం. 100 రోజుల (నిక్షయ్ శిబిరం) టిబిను ముందుగా గుర్తించుటకు అవసరమైన ఎక్స్ రేలను పెంచాలని, ఎన్‌టిఈపి సిబ్బంది వీలైనంత ఎక్కువ మంది ప్రజలకు పరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలని, టిబి వ్యాధి ఉన్నట్లు రోగులకు పరీక్షించే ఎక్స్ రే ఎన్ఎఎటి పరీక్షల సంఖ్య జిల్లాలో చాలా తక్కువగా వుందని రాష్ట్ర కమిషనర్ ద్వారా వచ్చిన లేఖలో వుందని కలెక్టర్ తెలిపారు. అందుకు నిక్షయ్ పోర్టల్ లో సమస్యలు ఉన్నాయని అందుకే డేటా అప్లోడ్ చేయడానికి ఆలస్యం అయిందని, ఈ సమస్యను పరిష్కరించుకుని త్వరితగతిన పూర్తి చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కృష్ణ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో డా. కృష్ణ డిఎంహెచ్ఓ, డా. పద్మ డిఐఓ, డా. భాస్కర్ నాయక్ ఎన్‌సిడి, డా. బ్లెస్సీ డబ్ల్యుహెచ్ఓ, గోపాలకృష్ణ పిఎండిటి కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

# ఏడాదిలో రూ.8కోట్లు




- మహబూబ్‌నగర్ జిల్లాలో 2033డ్రంకెన్ డ్రైవ్ కేసులు
- 174955 ఈ- చలాన్ కేసులు
- 2024లో రూ.8.20కోట్ల జరిమానా
- పోలీస్‌శాఖకు ఫైన్ల రూపంలో ఆదాయం



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రోడ్డు నిబంధనలు పాటించకపోవడం వల్ల ఒక్క ఏడాదిలో ఒక్క జిల్లాలోనే ఎనిమిదికోట్లకు పైగా చలాన్లు చెల్లించినట్లు వార్షిక నివేదిక ద్వారా తెలుస్తున్నది. సీట్లు బెల్టు ధరించనివారు,అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడుపడం, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ లాంటి కేసుల్లో పట్టుబడ్డ వారు చలాన్లు కట్టేసి తప్పించుకున్నాం అనుకుంటారు. అయితే ఈ విషయం తెలిస్తే ఒక్క సారిగా ఆశ్చర్యానికి గురికాక తప్పదు. కేవలం మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఈ చలాన్లు, డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో గత 2024లో రూ.8కోట్ల 20లక్షలకు పైగా పోలీస్ శాఖకు వాహనదారులు చెల్లించడం గమనార్హం.

### అతివేగ వేగం.. సీటు బెల్టు..

ప్రతి వాహనదారుడు రోడ్డు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్, రవాణా అధికారులు చెబుతున్నారు. రోడ్డు ప్రమాదాలకు మితిమీరిన వేగం ఒక ప్రధాన కారకం. ఇది డ్రైవర్లకు మరియు ప్రయాణీకులకు గణనీయమైన ప్రమాదాన్ని కలిగిస్తుంది. డ్రైవర్లు వేగ పరిమితిని మించి నడిపినప్పుడు, వారు తమ వాహనాలపై నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంటుంది. రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్కరినీ ప్రమాదంలో పడే అవకాశం ఉంది. వాహనం కదులుతున్నప్పుడు డ్రైవర్లు మరియు ప్రయాణీకులు ఇద్దరూ సీట్ బెల్టులు ధరించాలి. ప్రమాదం జరిగినప్పుడు, ముఖ్యంగా 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు బతికే అవకాశాలను పెంచడానికి సీట్ బెల్టులు ధరించడం చాలా ముఖ్యం. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్ వాడటం మానుకోవాలి. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు టెక్స్టింగ్ చేయడం వల్ల డ్రైవర్ దృష్టిని రోడ్డుపై నుండి పూర్తిగా మళ్లిస్తారు. ఇది ముఖ్యంగా రద్దీగా ఉండే ట్రాఫిక్ ప్రాంతాల్లో ప్రమాదాలు మరియు ఢీకొనే ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుంది...

### మద్యం సేవించి వాహనాలు నడపకూడదు..

మత్తు పదార్థాల ప్రభావంతో వాహనాన్ని నడపడం వల్ల డ్రైవర్ రోడ్డు పరిస్థితులు, ట్రాఫిక్ మరియు అవసరమైన సరైన డ్రైవింగ్ ప్రవర్తనను అర్థం చేసుకునే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. ఈ ప్రమాదకరమైన ప్రవర్తన ప్రమాదాలకు దారితీస్తుంది మరియు డ్రైవర్ మరియు ప్రయాణీకులకు మాత్రమే కాకుండా పాదచారు లకు మరియు సమీపంలోని ఇతర రహదారి వినియోగదారులకు కూడా గణనీయమైన ముప్పును కలిగిస్తుంది. ఇటీవలే జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా, మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కవాతు మైదానంలో డ్రైవర్లకు అవగాహన.. స్కూల్ మరియు కాలేజీ బస్ డ్రైవర్లకు ప్రత్యేకంగా ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించి, మానసిక నిపుణులచే సూచనలు అందజేసి, కంటి పరీక్షలు నిర్వహించారు. రోడ్డు భద్రతలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని, వారి ఆచరణే అనేక ప్రాణాలను కాపాడగలదని అన్నారు. సురక్షిత డ్రైవింగ్ కు శారీరక మరియు మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, డ్రైవర్లు తమ కంటి చూపు, మానసిక స్థితిపై క్రమం తప్పకుండా శ్రద్ధ చూపాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో పూర్తిస్థాయి దృష్టి పెట్టడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వంటి అంశాలను తెలిపారు. మానసిక నిపుణులు డ్రైవర్లకు ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో, శ్రద్ధను ఎలా కేంద్రీకరించాలో సూచనలు చేశారు. అదనంగా, డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, వారు ఆరోగ్యపరమైన సమస్యలపై సలహాలు అందించారు.

### ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**రోడ్డు ప్రమాదాలు గణనీయంగా పెరుగుతున్న దృష్ట్యా, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాల్సిన అవసరం ఉంది. టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, ఫోర్ వీలర్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవడం, నిబంధనలకు అనుగుణంగా డ్రైవింగ్ చేయడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ మానుకోవడం వంటివి మన ప్రాణాలను కాపాడుతాయి. నిరక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి. యువత ఏ చిన్న అజాగ్రత్తకూ గురికాకుండా బాధ్యతగా ఉండాలి. రోడ్డు నిబంధనలు పాటించకుండా ఇతరకులకు ఇబ్బందులకు గురి చేసే వాహనదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. చలాన్లు విధిస్తాం.**



**ఎస్పీ జానకీ ధరావత్**




వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## చేనేత పొదుపు పథకం పునః ప్రారంభం:జిల్లా కలెక్టర్

**గద్వాల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** తెలంగాణ చేనేత అభయ హస్త పథకంలో భాగంగా తెలంగాణ నేతన్న పొదుపు నిధి పథకంను పునః ప్రారంభం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత వృత్తిలో ఉన్న కార్మికులకు పొదుపు, సాంఘిక భద్రత కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేనేత కార్మికులు సహకార రంగము/ సహకారేతర రంగంలో ఉన్నటువంటి వారికి, దాన్ని సంబంధిత రంగుల అద్దకం/ డిజైనింగ్/ వార్పింగ్ /వైండింగ్, సైజింగ్ చేసే అందరికీ ఈ పథకం వర్తిస్తుందని,18సంవత్సరాలు పైబడిన వారు కనీసం 50శాతం చేనేత వృత్తి నుండి ఆదాయం పొందే కార్మికులకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి కార్మికుడు ప్రతినెల 15వ తేదీ లోపల తను సంపాదించిన వేతనం నుండి 8శాతం ఆర్డి-1 కు జమ చేసుకోవాలి. తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే 16 శాతం వేతనాలను సంబంధిత ఆర్ డి-2 ఖాతాకు జమ చేయనున్నట్లు, ఎట్టి పరిస్థితుల లో ఆర్‌డి డబ్బును 24నెలలలోపు తీసుకొనుటకు అనుమతింపబడదని తెలిపారు. లబ్ధి పొందు చేనేత కార్మికుడు, సహాయ సంచాలకులు చేనేత, జోలి శాఖ వారు ఉమ్మడిగా ఆర్‌డి-1, ఆర్ డి -2 ఎస్.బి ఖాతాలను జాతీయ బ్యాంకులో తెరువవలెనని అన్నారు. ఈ పథకంకు అర్హత కలిగిన చేనేత కార్మికుల కళాకారుల, అనుబంధ కార్మికులు దరఖాస్తులను ఈ నెల 15లోగా సహాయ సంచాలకులు చేనేత, జౌళి శాఖ కార్యాలయమునకు సమర్పించాలని తెలిపారు.

## లాన్ టెన్నిస్‌లో గోల్డ్, బ్రౌన్ మెడల్స్

**అడిషనల్ ఎస్పిని అభినందించిన జిల్లా ఎస్పీ**

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లాలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన మూడవ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్2025 లో భాగంగా నారాయణపేటజిల్లా నుండి అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హూల్ హక్ పాల్గొనిలాన్ టెన్నిస్ సింగిల్స్‌లో గోల్డ్ మెడల్,డబుల్స్‌లో బ్రౌన్‌మెడల్,



అడిషనల్ ఎస్పీని అభినందిస్తున్న ఎస్పీ

టీమ్ ఈవెంట్‌లో బ్రౌన్ మెడల్ గెలుపొందడం జరిగింది, అలాగే జిల్లా నుండి మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణి లాంగ్ జంప్‌లో బ్రౌన్ మెడల్ రావడం జరిగింది ఇద్దరినీ ఎస్పీ అభినందించారు. మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీకార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ అడిషనల్ ఎస్పీకి మెడల్స్ ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడాకారుల విజయాలు పోలీస్ శాఖలో స్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్యపాత్ర వహిస్తాయని క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని క్రీడా స్ఫూర్తి, పోలీసుల మధ్య ఐక్యతను పెంపొందించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులు తమ కృషి పట్టుదలతో సాధించిన విజయాలు పోలీస్ శాఖకు గర్వకారణమని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎస్పీ తెలిపారు.

## బాధితులకు రక్షణగా భరోసా

**మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి**

**భరోసా కేంద్రాన్ని సందర్శించి సమీక్ష**




భరోసా కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో ఫిబ్రవరి 4 ప్రభాతవార్త;** నిస్సహాయులకు బాధితులకు భరోసా కేంద్రం ఆత్మరక్షణగా ఉంటుందని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మొనప్పగుట్ట లోని భరోసా/షి టీం కేంద్రాన్ని సందర్శించి భరోసా, షీ టీమ్, కళాబృందం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. భరోసా కేంద్రంపై సమీక్షలో భరోసా కేంద్రం ద్వారా మహిళలు, పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. బాధితులకు అందిస్తున్న సలహాలు, మానసిక సహాయం, చట్టపరమైన మార్గదర్శకాలను మరింత మెరుగు పరచడానికి సూచనలు చేశారు. షీ టీమ్: మహిళలపై వేధింపులను నివారించడానికి షీ టీమ్‌లు చేపడుతున్న చర్యలను విశ్లేషించారు. సమాజంలో మహిళల భద్రతను పెంపొందించడానికి షీ టీమ్‌ల పనితీరును మరింత సమర్థవంతంగా చేయడానికి మార్గదర్శకాలు ఇచ్చారు. కళాబృందం: సామాజిక అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావడంలో కళాబృందం పాత్రపై చర్చించారు. మహిళల భద్రత, శిశు సంరక్షణ, సైబర్ నేరాల, ట్రాఫిక్ నిబంధనలు నివారణ వంటి అంశాలపై కళాబృందం ప్రదర్శనలను మరింత ప్రభావవంతంగా నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందించారు. ఈ సమీక్షా సమావేశం ద్వారా మహిళల భద్రత, శిశు సంరక్షణ, సైబర్ నేరాల నివారణ ట్రాఫిక్ నిబంధనలు వంటి అంశాల్లో భరోసా, షీ టీమ్, కళాబృందం సిబ్బంది సమన్వయంతో పనిచేసే విధానాలను రూపొందించారు. సమాజంలో అవగాహన పెంపొందించడానికి, బాధితులకు తక్షణ సహాయం అందించడానికి, నేరాలను నివారించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశం ద్వారా మహిళల భద్రతకు సంబంధించిన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, భరోసా ఇన్చార్జి డబ్ల్యుఎస్ఐ సుజాత, భరోసా సిబ్బంది, షి టీమ్ కళాబృందం సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ జానకి

# బైపాస్ రోడ్డు కోసం ఇండ్ల కూల్చివేత

- భారీగా మోహరించిన పోలీస్, అగ్నిమాపక, వైద్య సిబ్బంది
స్వల్ప వాగ్వివాదం,ఉద్రిక్తత

**కల్వకుర్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**చారకొండ మండలం కేంద్రంలో జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మంగళవారం ఉదయం నుండి అధికారులు ఇండ్ల కూచివేత ప్రారంభించారు. మొత్తం 30 ఇండ్లుకు గాను 1 మర్రిపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ మరియు 6 మంది మాత్రమే నష్టపరిహారాన్ని తీసుకోలేదని, వారికి కూడా నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేస్తామని తహసీల్దార్ సునిత పేర్కొన్నారు. ఒకేసారి మర్రిపల్లి, చారకొండ మండల కేంద్రంలో భారీ భద్రత బలగాల, మండల స్థాయి ఉద్యోగుల సమక్షంలో జేసీబీలు, హిటాచీలు, టిప్పర్ల సహాయంతో కూల్చివేతలు ప్రారంభమయ్యాయి. నష్టపరిహారం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న బాధితుల్లో ముగ్గురు మహిళలను అరెస్టుచేసి వెల్దండ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఉదయం6గంటలకు ప్రారంభమైన కూల్చివేతలు మధ్యాహ్నం 3.30గంటల్లోపు పూర్తయింది. బాధిత కుటుంబాలు నష్టపరి హారాన్ని పెంచాలని, ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని ఆందోళన



ఇండ్లు కూల్చివేస్తున్న దృశ్యం

చేసిన బాధిత కుటుంబాలకు నచ్చ జెప్పి కూల్చివేతలు పూర్తి చేశారు. తాము నిర్మించుకున్న ఇండ్లను కూల్చి వేయడంతో ఒక మహిళ స్పృహ తప్పి పడిపోగా ఆమెను 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. స్వల్పపాటి వాగ్వివాదాలు, ఉద్రిక్త వాతావరణం నెలకొన్నప్పటికి ఇండ్లు కూల్చి వేత ప్రక్రియ సజావుగానే ముగిసింది. ఈకార్యక్రమంలో వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, చారకొండ ఎస్సై శంషుద్దీన్, తహసీల్దార్ సునిత, డీటి విద్యా ధరి, ఎంపీడీఓ ఇస్సాక్ హుస్సేన్, వైద్య అగ్నిమాపక, వైద్య సిబ్బం ది, మండల స్థాయి అధికారులు, హైవే అథారిటీ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



రోధిస్తున్న బాధిత మహిళా



భారీగా మోహరించిన పోలీసులు

## మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**బాధితుల ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపడుతాం:డీఎస్పీ వెంకటేశ్వర్లు**

**కల్వకుర్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** కల్వకుర్తి ఒక రూపాయి పెట్టుబడి పెడితే మరో రూపాయి లాభం వస్తుందనే మాయమాటలతో ప్రజలను మోసం చేసిన ముజంమ్మిల్‌ను అరెస్టు చేసి విచారణ చేస్తున్నామని కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలో గల వ మౌలానాగా పనిచేస్తూ ప్రార్థన సమయానికి మసీదుకు వచ్చే వ్యక్తులతో మమేకమై రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభం వస్తుందని నమ్మించి 2020నుండి 23వరకు 90కోట్లు వసూలుచేసి 50కోట్ల వరకు బాధితులకు తిరిగి ఇచ్చారని ముజంమ్మిల్ పేర్కొన్నారు. రూ.14కోట్లు పెట్టుబడి పెట్టిన ఒక వ్యక్తి మరణించడంతో పెట్టుబడి పెట్టిన వ్యక్తులకు తిరిగి చెల్లించలేక ఇబ్బంది అయ్యిందని, దీంతో ప్రజలు తిరుగుబాటు చేశారని డీఎస్పీ తెలిపారు. పెట్టుబడి పెట్టించేందుకు 24 మంది ఏజెంట్లను నియమించుకున్నాడని,వారికి అత్యాశ చూపి పెట్టుబడి పెట్టించారని, మొదటగా పెట్టుబడి పెడితే తిరిగి ఇవ్వడంతో అనేకమంది ఆసక్తి చూపి పెట్టుబడి పెట్టారన్నారు. అధికలాభం చూయించి మోసంచేస్తున్న ముజంమ్మిల్‌ను రంగారెడ్డిజిల్లా మహేశ్వరం గ్రామంలో సీఐ నాగార్జున ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకొని కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. ముజంమ్మిల్‌పై కల్వకుర్తి పోలీస్‌స్టేషన్లో 2కేసులుఉన్నాయని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం పార్వతీపురంలో మరో కేసు నమోదైందని, కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో నమోదు అయిన ఒక కేసులో 41 ఏసిఆర్‌పి సెక్షన్ కింద నోటీసు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించారన్నారు. అధిక లాభం ఆశించి పెట్టుబడి పెట్టిన రూపాయలను ఆయన కూడా రియల్ ఎస్టేట్ రంగంలో, ట్రేడింగ్ వ్యాపారాలలో పెట్టుబడి పెట్టానని సూచించారని డీఎస్పీ తెలిపారు. అతన్ని అదుపులోకి తీసుకున్నప్పుడు చెక్కులు, డాక్యుమెంటలు స్వాధీనం చేసుకొని బాధితుల నుండి ఫిర్యాదుల మేరకు వాగ్మూలం తీసుకొని విచారణ కొనసాగిస్తామని తెలిపారు. అలాగే ముజంమ్మిల్‌ను కోర్టులో హాజరు పరిచి కస్టడీలోకి తీసుకొని తన ఆస్తులతో పాటు పూర్తి లావాదేవీలపై విచారణ చేసి కోర్టులో అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సీఐ నాగార్జున,ఎస్సై మాధవరెడ్డిలు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

# నవజాత శిశువుల మరణాలు అరికట్టేందుకు పటిష్ట చర్యలు: జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** జిల్లాలో నవజాత శిశువుల మరణాలు అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. నవజాత శిశువుల మరణాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి మంగళవారం వైద్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అదేవిధంగా, 2024 లో జిల్లాలో నవజాత శిశు మరణాలు సంభవించిన నాలుగు కేసులపై సంబంధిత పీహెచ్‌సి వైద్యులు, బాధితులతో వెబ్ ఎక్స్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నాలుగు కేసుల్లోనూ ప్రధానంగా శ్వాస సంబంధిత, నెలలు నిండకముందే జన్మించడం వంటి సమస్యలు ఉన్నట్లు వైద్యులు తెలుపగా, దానికి పరిష్కారానికి కావాల్సిన వెంటిలేటర్స్ సహా ఇతర సామాగ్రిని సమకూర్చేందుకు చర్యలు ప్రారంభించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నవజాత శిశువుల మరణాలు సంభవించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రుల్లో డెలివరీలు చేయడంతోపాటు ఆ తర్వాత శిశువు పరిస్థితులపై కొద్దిరోజులు ఫాలోఅప్ కూడా చేయాలన్నారు. శిశువులకు వైద్య పరీక్షలు చేయడంతో పాటు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. ముఖ్యముగా చిన్నపిల్లలలో పుట్టగానే శ్వాస ఆడక పోవడం,



వైద్యశాఖ, సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

శరీరం ఉష్ణోగ్రతల సక్రమంగా ఉండకపోవడము, పోషకాహారం లోపం వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. శిశువు అత్యవసర స్థితిలో ఆసుపత్రికి వెళ్ళినప్పుడు వారికి సరైన విధంగా ఆస్పత్రి సిబ్బంది స్పందించారా లేదా అని అడిగారు. శిశువుకు అతి అవసర పరిస్థితి ఏర్పడి ఆసుపత్రికి వెళ్ళిన సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా? ఉంటే సరిగానే స్పందించారా? అనే విషయాలను బాధితులతో మాట్లాడి తెలుసుకున్నారు.

### బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్

జిల్లాలో బాల్యవివాహాలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాల్యవివాహాలు సంఘటనలు దృష్టికి వస్తే వెంటనే బాధ్యులపై (తల్లితండ్రులు, వివాహాన్ని జరిపించిన వారు) వెంటనే కేసులు నమోదు చేయాలని జిల్లా సంక్షేమ శాఖ పరిధిలోని బాలల సంరక్షణ విభాగానికి ఆదేశించారు. ఈ విషయంలో ఏ మాత్రం వెనకాడ వద్దని, తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గత ఏడాది కాలంలో బాల్యవివాహాలకు సంబంధించిన సంఘటనల జాబితా తీసుకుని చర్యలను ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యరోగ్య శాఖాధికారి శ్రీనివాసులు, జిటిపి సుపరిండెంట్ రంగారావు, గైనకాలజీ విభాగ నిపుణులు కిరణ్మయి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డి సి పి ఓ రాంబాబు, వైద్యధికారులు సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రామింగ్ అధికారులు, మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల బలోపేతం కోసం అడ్మిషన్ డ్రైవ్

### అధ్యాపక బృందంచే మోటివేషన్ క్లాసులు

**పెబ్బేరు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా కంచిరావుపల్లి గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో వచ్చే సంవత్సరం అకాడమిక్ ఇయర్ జూన్ లో అధికంగా విద్యార్థులను అడ్మిషన్ చేయించుటకై పెబ్బేరు మండలంలోని వివిధ జిల్లా ఉన్నతపాఠశాలలను సందర్శిస్తూ అడ్మిషన్ కోసంమోటివేషన్ క్లాసులు నిర్వహిస్తున్నారు. కంచిరావుపల్లి గ్రామం జిల్లాఉన్నత పాఠశాలలోని పదవతరగతి విద్యార్థులకు మంచి ఫలితాలను సాధించిపై చదువుల కోసం ఇంటర్మీడియట్‌లో మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరవలసిందిగా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. మా జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఈసి, హెచ్‌ఈసి, ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం లో గ్రూప్‌లు ఉన్నాయని ప్రతి సంవత్సరం మా జూనియర్ కళాశాల నుండి మా విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తూ వస్తున్నారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సరస్వతి, లెక్చరర్లు హనుమంత్ రెడ్డి, సి కృష్ణయ్య, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తున్న అధ్యాపక బృందం

## ఖానాపూర్‌లో ఘనంగా బండారు ఉత్సవాలు

**ఆత్మకూరు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణ శివారులోని ఖానాపూర్ గ్రామంలో మంగళవారం రోజు కురుమల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ జాతరకు సంబంధించి బండారు ఉత్సవాలను బీరప్ప ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ కురుమ సోదరులు గ్రామ నడిబొడ్డులో ఉత్సవాలను నిర్వహించుకుంటూ బండారు చల్లుకొని ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో నిర్వహిస్తున్న బండారు ఉత్సవాలకు హైదరాబాద్, ముంబై తదితర పట్టణాలకు వలస వెళ్లిన కురుమ సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి బండారు ఉత్సవాలలో పాల్గొని మొక్కలు తీర్చుకోవడం విశేషం. ఈ సందర్భంగా మంగళవారం రోజు ఖానాపూర్ గ్రామంలో పెద్ద ఎత్తున మేకలను గొర్రెలను బలివ్వడమే కాకుండా మద్యం ఏరులై పారడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ,గోపాల్పేట మాజీ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, మున్సిఎల్ కౌన్సిలర్ చెన్నయ్య, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్, స్పోర్ట్స్ మీట్

### 2025లో పతకాలు సాధించిన జిల్లా పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ

**గద్వాల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** కరీంనగర్‌లో జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 క్రీడాల్లో జిల్లాకి చెందిన క్రీడాకారులు 02- బంగారు పతకాలు, 01-కాంస్యం పథకం సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు బుధవారం జిల్లా ఎస్పీ.టి శ్రీనివాసరావుని జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పతకాలు సాధించిన సిబ్బంది వివారాలు రామాంజనేయులు కానిస్టేబుల్ తైక్వాండో అండర్ 87 కేజీస్ విభాగంలో 01-మెడల్ యు.రవి కుమార్ కానిస్టేబుల్ తైక్వాండో అండర్ 68 కెజిస్ విభాగం లో 01-గోల్డ్ మెడల్, వీర ప్రతాప్ రెడ్డి సాయుధ దళ కానిస్టేబుల్) స్విమ్మింగ్, 01-బ్రోంజ్ మెడల్ ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ.ఓ సతీష్ కుమార్, ఆర్.ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ శ్రీనివాస్‌రావు

## పడి పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

**ధన్వాడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ధన్వాడ మండలం మంత్రోన్ పల్లి గ్రామంలో శివ స్వాముల పడి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసి ప్రత్యేక పూజా హారతి కార్యక్రమంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివస్వాముల కృపాకటాక్షాలు,ఆయురారోగ్యాలతో స్వామి వారి ఆశీర్వాదాలు చల్లని చూపులు అందరిపై ఉండాలని కోరుకోవడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌ను శివస్వాములు శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జిన్నారం రాజవర్ధన్ రెడ్డి,రవికుమార్ యాదవ్,నీరటి నరసింహులు నాయుడు ముదిరాజు,మరికల్ వైస్ మాజీఎంపీపీ గౌని శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి కానుగంటి నారాయణ, పెంట మీది నరసింహులు,నీరటినారాయణ,యంనోన్‌పల్లి కురువ వంకోల్ల రాములు,కురువయాదయ్య, మంత్రోనిపల్లి శివ స్వాములు వెంకటస్వామి, రాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


శివస్వాముల పడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ బండారు మహోత్సవం

**ధన్వాడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ధన్వాడ మండలం ఏమ్నొనిపల్లె గ్రామములో కురుమ సోదరులు పరమ పవిత్రంగా భావించే బండారు కార్యక్రమం ఆలయ పూజారి శ్రీ కుర్వయాదయ్య, శ్రీ గౌడ్ కతలప్ప కంసాన్ పల్లి వాస్తవ్యులు, గ్రామ వొంకొల్ల సపరివార సమేతంగా గ్రామ ప్రజలు, పరిసర గ్రామ ప్రజలు, హైద్రాబాద్, వివిధ జిల్లాల నుండి వచ్చిన కురుమ సోదరులతో జన సంద్రంగా మారి పసుపు మయంతో శోభాయమానంగా వెలిసింది. కురుమ సోదరులతో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు భక్తి శ్రద్ధలతో ఇట్టి వేడుకను ఘనంగా నిర్వహిస్తూ ఆనందంలో భక్తి తో పరవశిస్తూ ఒకరిపై ఒకరు పసుపు బండారు చల్లుకుంటూ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులతో పాటు ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి నరహరి ముదిరాజ్,బోయనగేష్, కాశినాథ్‌రెడ్డి , బోయ పెద్ద నర్సిములు , నరసింహారెడ్డి , బాలయ్య గౌడ్, శేఖర్ రెడ్డి , నవాబ్ మియ, మొసల్ల నర్సింలు,మ్యాకలి బాలయ్య,బోయ రాజు, బోయ రమేష్ , ప్యాట రమేష్ , బోయ చిన్న నర్సింలు తదితర భక్తులు పాల్గొన్నారు.


మహోత్సవం నిర్వహిస్తున్న నాయకులు

## వెల్టూర్‌లో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు గ్రామంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం శ్రీ అలివేలు మంగ సమేత లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ప్రారంభోత్సవం రోజైన మంగళవారం గ్రామంలో పల్లకి సేవలు నిర్వహించారు. రాత్రి స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణోత్సవానికి పలువురు పాల్గొని తిలకించారు. బుధవారం వేకువజామున భారీ జనసమూహం మధ్య రథోత్సవం వైభవంగా జరిగింది. రంగు రంగుల పూలతో అలంకరించిన రథోత్సవాన్ని గ్రామపంచాయతీలకు రథోత్సవం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు అర్చకులు వెంకటేశ్వర్లు, భాస్కర చారి, గోస్కె బాల్‌రాజు,మాజీఎంపిటిసి రెడ్డి రంగారెడ్డి,మాజీ సర్పంచులు గున్నమోని లింగమయ్య, రాగి వేణుగోపాల్ రెడ్డి,సీనియర్‌నాయకులు బూషీరాజు మల్లయ్య, గోస్కె జంగయ్య, తోకల జైపాల్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, గుడ్డటి బాలరాజు,జంగా రావు, రాజు,చింతోజు చెన్నయ్య , జంగయ్య, నిరంజన్, మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బ్రహ్మచారి,వెంకటేశ్వర్లు, వెంకటయ్య, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.


వెల్టూర్ గ్రామంలో పల్లకి సేవ నిర్వహిస్తున్న గ్రామస్తులు

## ప్రణాళిక బద్ధంగా చదవాలి : ఎంఈఓ

**చిన్నచింతకుంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని మండల విద్యాధికారి మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి పదవ తరగతి పరీక్షల్లో ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. విద్యార్థినిలకు అందిస్తున్న విద్యా బోధనను పరిశీలించారు. పదవ తరగతిలో ఈసారి గ్రేడ్‌లను తొలగించి మార్కులను తీసుకొచ్చారని ఆయన తెలిపారు. పదవ తరగతి పరీక్షలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. విద్యార్థినిలకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


కస్తూర్బా విద్యార్థినిలకు సూచనలిస్తున్న ఎంఈఓ

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ఆస్పత్రిలోని అసంక్రమిత వ్యాధుల నివారణ (ఎన్ సి డి) విభాగాన్ని సందర్శించి పరిశీలించారు. అసంక్రమిత వ్యాధులపై రోగులకు అందిస్తున్న సేవలను గురించి తెలుసుకున్నారు. క్యాన్సర్, బిపి, షుగర్ రోగులకు అందిస్తున్న చికిత్సలపై ఆరా తీశారు. క్యాన్సర్ బారిన పడి చికిత్స పొంది కోలుకున్న మహిళ సైదమ్మను కలెక్టర్ సన్మానించి, అభినందించారు. అదేవిధంగా, క్యాన్సర్ నివారణ కోసం కృషి చేస్తున్న సిబ్బంది, నర్సులను, వైద్యాధికారులను ప్రశంసా పత్రాలతో అభినందించారు. అనంతరం కలెక్టర్ ఆస్పత్రిలోని పలు విభాగాలను తనిఖీ చేశారు. ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో స్వయంగా మాట్లాడుతూ వైద్యులు సమయానికి అందుబాటులో ఉంటున్నారా లేదా, సక్రమంగా చికిత్స అందిస్తున్నారా అని ఆరా తీశారు. వైద్యులు రాసి ఇచ్చిన చీటీలను తీసుకుని ఫార్మసీ స్టోర్ సిబ్బంది మందులు ఈ సరిగ్గా ఇస్తున్నారా లేదా అనేది పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు అన్ని మందులు ఇక్కడే ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అనంతరం, ఆస్పత్రిలో అడ్మిట్ అయిన రోగుల వార్డులోకి వెళ్లి వారికి మెరుగైన సేవలు అందుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులతో మాట్లాడుతూ ఏ సమయానికి వస్తున్నారు, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత డ్యూటీ డాక్టర్స్ రూమ్ ని సందర్శించి, బయోమెట్రిక్ యంత్రాలను పరిశీలించారు.


ఆస్పత్రిలోని పలు విభాగాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి



వైద్యాధికారులను ప్రశంసా పత్రాలతో అభినందిస్తున్న కలెక్టర్

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, సూపరింటెండెంట్ రంగారావు, ఎన్ సి డి వైద్యులు రామచంద్ర, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధరణి లోపాలను సరిచేసి రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

**అమరచింత ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ధరణి భూమాతలో రైతులకు సంబంధించిన లోపాలను సరి చేసిన వెంటనే రైతుల సమస్యలను పరిష్కరిస్తామని వనపర్తి జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం అమరచింత మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. అలాగే తహశీల్దార్ కార్యాలయం సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవికాలంలో రైతులు భూముల సర్వే కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని జిల్లాలో సర్వేర్ల కొరత ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం వనపర్తి జిల్లాలో 17,000 దరఖాస్తులు వచ్చాయని ప్రభుత్వం మంజూరు చేసిన వెంటనే లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన అన్నారు. జిల్లాలో రబీ సీజన్లో 2 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 516 కోట్లు రైతులకు చెల్లించామని జిల్లాలో రైతు బోనస్ 30 కోట్లు నిధులలో 22 కోట్లు నిధులు వచ్చాయని వారంలోగా రైతు ఖాతాలో జమ చేస్తామని మిగతా 12 కోట్లు ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే రైతులకు చెల్లిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమరచింత తహశీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు రెవిన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు

## బీసీ ప్రీ, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల సామగ్రి సరఫరాకు టెండర్లు

**గద్వాల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బీసీ ప్రీమెట్రిక్, పోస్ట్‌మెట్రిక్ వసతిగృహాలు(12) అవసరమైన 18రకాల వంటపాత్రలు, ఇతర సామగ్రిని సరఫరా చేయడానికి ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రేడ్‌లైసెన్స్ కలిగిన ఆసక్తిగల వ్యాపారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మి నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల వ్యాపారులు టెండర్ ప్రాసెసింగ్ ఫీజు కింద రూ.5,000/- ఈ.ఎం.డి (ఎర్నెస్ట్ మనీ డిపాజిట్) రూ.1,00,000/- ను జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి, జోగులాంబ గద్వాల వారి పేరుమీద డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలన్నారు. టెండర్ షెడ్యూల్ ఫారాలు నేటి నుండి 10వ తేదీ మధ్య ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం, జోగులాంబ గద్వాల వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. టెండర్లను 12 ఫిబ్రవరి, 2025 మధ్యాహ్నం 3:00గంటలకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ),చైర్మన్,జిల్లా కొనుగోలు కమిటీ కార్యాలయం, జోగులాంబ గద్వాల వద్ద తెరవనున్నారు. గడువు తీరిన తర్వాత వచ్చిన టెండర్లను స్వీకరించరని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జోగులాంబ గద్వాల వారికి ఈ టెండర్‌ను వాయిదా వేయడానికి లేదా రద్దు చేయడానికి పూర్తి అధికారముందని పేర్కొన్నారు. ఆదివారం సెలవు గమనించగలరని తెలిపారు.

## ఆత్మకూరులో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ఆత్మకూరు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో మంగళవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి వార్షికబడ్జెట్లో రాష్ట్రానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన,డీఏపీ ఎరువులపై తగ్గింపు మధ్యతరగతి ప్రజలకు ఆదాయ పన్ను చెల్లింపు విషయంలో ఊరట కల్పించే విషయాలను ప్రజలకు ఎంతగానో మేలు చేస్తున్న విషయాన్ని ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రచారంచేయాలని అందులో భాగంగానే నరేంద్రమోడీ,నిర్మల సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల సమయంలో ఆరోగ్యారెంటీలు అమలు చేస్తామని ప్రగల్బాలు పలికినప్పటికీ ఆచరణలో మాత్రం పూర్తిగా విఫలమైందని విషయాన్ని మరుగున పడవేసి ఎందుకే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పై అవాకులు, చవాకులు పేరడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు.ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్‌నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి,ఎల్లన్న,అనిల్ గౌడ్ ,నరసింహ,వెంకటన్న,నీలారెడ్డి,రాములు తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ఆత్మకూరులో ప్రధాని, ఆర్థిక మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

## ఎంపిటిసి స్థానాలపై అఖిలపక్ష నాయకుల సమావేశం

**మద్దూర్,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలపై అఖిలపక్ష నాయకులతో మంగళవారం రోజు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. గత వారం రోజుల నుంచి ఉమ్మడి మద్దూరు మండలంలోని ఎంపీటీసీ స్థానా లను పెంచాలని ప్రతిపాదన ప్రభుత్వానికి అధికారులు పంపించారు. దానిలో భాగంగానే మద్దూరు మండలానికి 11 కొత్తపల్లి మండలానికి 7 ఎంపిటిసి స్థానాలు కేటాయించాలని అఖిలపక్ష నాయకులు అధికారులను కోరడంతో అధికారులు అదే నివేదిక ప్రభుత్వానికి పంపించారు. కానీ 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి మద్దూర్ మండలంలోని 19 ఎంపిటిసి స్థానాల కుగాను గత రాత్రి ప్రభుత్వం గతంలో ఉన్న ఎంపీటీసీ స్థానాలని కొనసాగించాలని సర్క్యులర్ విడుదల అయిందని అధికారులు అఖిలపక్ష నాయకుల దృష్టికి తీసుకువచ్చారు కానీ అఖిలపక్ష నాయకులు దానిని వ్యతిరేకి స్తూ 2021 జనాభా లెక్కల ప్రకారం ఎప్పుడు పెంచాలని నాయకులు అధికారులను కోరారు. అనంతరం మాజీ ఎంపీటీసీ సభ్యుల తరఫున మాట్లాడుతూ కొత్తగా తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి స్థానాలను పెంచిన మాదిరిగా ఎంపిటిసి స్థానాలు కూడా పెంచాలని సభ్యుల తరఫున అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారెడ్డి కొత్తపల్లి ఎంపీడీవో కృష్ణారావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు

## అత్యంత వైభవోపేతంగా ద్వాదశి మహా పడిపూజ

**కోయిలకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** జ్యోతిర్లింగాల ద్వాదశ మహా పడిపూజ కార్యక్రమం మంగళవారం మండలంలోని పారుపల్లి గ్రామంలో అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగలా కొనసాగింది. పార్ పల్లి గ్రామానికి చెందిన గురు స్వామి ఎర్రోళ్ల చెన్నయ్య, రాధా దంపతుల స్వగృహములో శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మహాపడి పూజా కార్యక్రమానికి శివ స్వాముల గురుస్వామి కనాయపల్లి శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిర్లింగాల ద్వాదశి మహా పడిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామివారిని అలంకార ప్రాయంగా తీర్చిదిద్ది అభిషేకం, నైవేద్యము సమర్పించి ప్రత్యేక పూజాధి కార్యక్రమాలు గావించారు. శివస్వాముల మహా పడిపూజలో పాల్గొనడానికి మండలం నుంచే కాకుండా ఇతర మండలాల నుంచి శివ స్వాములు భారీ సంఖ్యలో హాజరయ్యారు. శివ స్వాములు భజన సంకీర్తనలతో, ఆడి పాడుతూ శివనామ స్మరణ గావించారు. దీంతో పారుపల్లి గ్రామమంతా శివమయమైపోయింది. జ్యోతిర్లింగాల ద్వాదశ మహా పడిపూజ కార్యక్రమానికి వచ్చి వెళ్లిన శివస్వాములు అందరికీ నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో శివ స్వాములు, గురుస్వాములు రవికుమార్, గార్లపాడు చంద్రశేఖర్, దామాయపల్లి సత్యం,ఇబ్రహీం నగర్ నాగరాజు, నర్వ రమేష్ తదితర శివ స్వాములు,గురు స్వాములు పాల్గొన్నారు.


మహా పడిపూజలో శివ స్వాములు

## మొక్కజొన్న వంగ పంటలపై సస్యరక్షణ : కె వి కె శాస్త్రవేత్త

**వీపనగండ్ల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మొక్కజొన్న, వంగ పంటలపై జీవ నియంత్రకాలాచే సస్యరక్షణ అను క్షేత్రాలను రైతు పొలంలో ఏర్పాటుచేసి మంగళవారం నాడు పరిశీలించినట్లు మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త రాజేంద్రరెడ్డి ఉద్యాన శాస్త్రవేత్త శ్రీ సురేష్ కుమార్ తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం జీవ నియంత్రణ శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ బాబు హాజరై సూచనలు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటలను రక్షించుకోవడం రైతులు జీవ నియంత్రణ పద్ధతులపై సూచనలు చేయడం జరిగిందని వారు తెలిపారు. జీవ నియంత్ర కాలాతో వ్యవసాయలో సస్యరక్షణ చేయడం వలన పురుగుమందులు వాడే అవసరం లేకుండా ఉంటుందని వారు ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో వంగ, మొక్కజొన్న పంటలను పరిశీలించడంతోపాటు పురుగుమందుల అవశేషాలు పంటలలో కూరగాయల్లో ఉండకపోవడం వలన ప్రజలు ఆరోగ్య భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రదర్శనశాలను ఆయా గ్రామాలలో పరిశీలించినట్లు వారు తెలిపారు. ఇందులో రైతులు శాస్త్రవేత్తలు పాల్గొన్నట్లు వారు తెలిపారు.



## భట్టుపల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు తహసీల్దార్ స్థల పరిశీలన


స్థల పరిశీలన చేస్తున్న తహసీల్దార్,డిప్యూటీ తహసీల్దార్

**భూత్పూర్,ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం భట్టుపల్లిగ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా నిర్మించే ఇందిరమ్మ నిర్మాణాలను మంగళవారం భూత్పూర్ తహసీల్దార్ ఎంఎ రెహమాన్ ,డిప్యూటీ తహసీల్దార్ గీత స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,మాజీసర్పంచ్ ఆంజనేయులునాయక్‌తో పాటు తారు నాయక్ ,దశరథ్,పాండు,జైపాల్,గంగాధర్ పాల్గొన్నారు.

## గట్టు తిమ్మప్ప దర్శకుంచుకున్న మాజీ మార్కెట్ చైర్మన్


స్వామివారిని దర్శించుకున్న మాజీ మార్కెట్ చైర్మన్

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** శ్రీ గట్టు తిమ్మప్ప జాతర సందర్భంగా బ్రహ్మంగారి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి సమేత పద్మావతి అమ్మవారిని మాజీ మార్కెట్ చైర్మన్ తిమ్మప్ప దర్శించుకొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎల్లవేళలా ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని దర్శించడం జరిగిందన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రావు, మక్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహ గౌడ్, బిల్డర్ తాయప్ప, జట్ల శంకర్, బ్రహ్మయ్య, వెంకటేశ్ గౌడ్, వడ్ల శ్రీను,అశోక్ గౌడ్, రామకృష్ణ, బలప్ప కర్నె శ్రీను, విలేకరి కర్నె బాల్ రాజు,ప్యాట రాములు,కర్నె కృష్ణయ్య తదితరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామంలో కావలి వెంకటన్న అకాల మరణం చెందడంతో ఆ కుటుంబానికి దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కోట్ల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు తెలిపారు.

## తిరుమలాపూర్‌లో పశువుల గడ్డి దగ్ధం

**ఉప్పునుంతల,ఫిబ్రవరి4 ప్రభాతవార్త :** మండలంలోని సదగోడు గ్రామపంచాయతీ శివారు గ్రామమైన తిరుమలాపూర్ గ్రామంలో యాదవ్ రెడ్డి అనే రైతుకు చెందిన పశువుల గడ్డి దగ్ధమైంది. వ్యవసాయ పొలంలో ఉన్న పాకలో పశువుల గడ్డిని నిలువ ఉంచారు. మంగళవారం మధ్యాహ్నం దురదృష్టవశాత్తు గడ్డివాముకు నిప్పు అంటుకొని దగ్ధమవుతుండగా వెంటనే 100కు కాల్ చేశారు. సమాచారం అందుకున్న ఉప్పునుంతల ఇంతియాజ్, యు. లింగంలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. వెంటనే స్పందించిన పోలీసులు అచ్చంపేట ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. గడ్డివాముతోపాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న పంట పొలాలకు నువ్వు అంటు కుంటుండంతో పశువుల గడ్డి వాము కు అంటుకున్న మంటలు ఆర్పి వేశారు. దీంతో పాటు పరిసర ప్రాంతాల్లో చెల్ల రెగుతున్న మంటలను ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలను ఆర్పి వేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనతో దాదాపు లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు విచారణలో వెల్లడించారు.

## భక్తిశ్రద్ధలతో సామూహిక స్వామి వ్రతాలు

### వెంకన్న స్వామికి భక్తులు తులాభారం సమర్పణ


తులాభారం సమర్పిస్తున్న ధర్మకర్తల మండలి చైర్మన్

**బిజినపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** పాలెం శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రథసప్తమి వేడుకలను పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి తన ఎత్తు బంగారాన్ని (పట్టిక బెల్లం) తులాభారం సమర్పించి ప్రారంభించారు. పాలెం గ్రామస్తుడు వర్కాల శ్రీరాములు తన భార్య జయప్రద జ్ఞాపకార్థం రూ.2.50 లక్షల విలువైన లైట్లను ఆలయానికి అందించారు. భక్తులకు మాజీ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి అన్న ప్రసాద అందిస్తున్నట్లు తెలిపారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి చిలుకూరు రంగారావులు ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఆలయ కమిటి సభ్యులు గాడి సురేందర్, సొప్పరి బాలస్వామి, కురుమయ్య, జగదీష్, ఐల రవీందర్ రెడ్డి, కొంకలి మదు, జగదీష్ తదితరులు ఉన్నారు.

# పేదలు, మధ్యతరగతి బడ్జెట్

- డిపిఆర్ లేని.. కేసులు ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు ఎలా కేటాయిస్తారు?
- కాంగ్రెస్ హామీల అమలు చేయకుండా కాలయాపన
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి
- ప్రధాని మోడీ , కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్, ఎంపీ డీకే అరుణ చిత్రపటాలకు క్షీరాభిషేకం


ప్రధాని మోడీకి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి4 ప్రభాతవార్త;** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన బడ్జెట్ పేద మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు చేసే విధంగా ఉందనీ, ఇన్కమ్ టాక్స్ చెల్లించే వారికి ఈ బడ్జెట్లో వెసులుబాటు కల్పించిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణచౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీకి, దేశ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి, పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మకు పాలమూరు జిల్లా శాఖ తరఫున క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగా ఆదుకునేందుకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా ఐదు లక్షల వరకు రుణం పొందే అవకాశం కల్పించిందని, వైద్య విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి జిల్లాకు వైద్య కళాశాలలను నిర్మించేందుకు ఈబడ్జెట్లో వీలు కల్పించిందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో కేసులు ఉన్నందున నిధుల కేటాయింపునకు టెక్నికల్‌గా ఇబ్బందులు అవుతాయనీ, ముఖ్యంగా పంపులు ఇతర సామాగ్రి కొనడంలో అవినీతి జరిగిందని కేసు కూడా ఉందనీ అందుకే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర ప్రాజెక్టుగా తీసుకోదన్నారు. డి.పి.ఆర్ లేకపోవడం కూడా మరో కారణంగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, దీనివల్ల ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ నాయకులు ప్రజల దృష్టిని మళ్లించేందుకు ధర్నాలు నిరసనలు చేపడుతున్నారని పేర్కొన్నారు. యువతకు నిరుద్యోగ భృతి, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, అర్హులందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి ఏ ఒక్కరికి కూడా ఇచ్చిన పాపాన పోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కృష్ణవర్ధన్ రెడ్డి, క్రిస్టియన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు, కె.రాములు, బుచ్చిరెడ్డి, పాండురంగారెడ్డి, అచ్చుగట్ల అంజయ్య, పద్మవేణి, నిరంజనమ్మ, కె .సతీష్ కుమార్, ఎడ్ల కృష్ణయ్య, యాదయ్య, సుబ్రహ్మణ్యం, నాగరాజు యాదవ్, కరుణాకర్ రెడ్డి, వీరన్న, బుద్దన్న, నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



**గద్వాల ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ అని,బడ్జెట్ లో తెలంగాణ పేరును ప్రస్తావించకపోతే తెలంగాణకి ఏమి ఇవ్వనట్టా అని బీజేపీ నాయకులు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చురకలు అంటించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహబూబ్‌నగర్ జిల్లా పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ సూచన మేరకు మంగళవారం గద్వాల పట్టణ కేంద్రంలోని వైయస్సార్ చౌక్ దగ్గర పట్టణ అధ్యక్షురాలు రజక జయ శ్రీ ఆధ్వర్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025-26 లో 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు పన్ను రద్దు చేసిన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు హాజరై నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు, బిజెపి సీనియర్ నాయకులు బండల వెంకట రాములు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పేదలు, మధ్యతరగతి ప్రజలు ఉద్యోగులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. 12 లక్షల ఆదాయం ఉన్నవారికి పన్ను రద్దుతో చాలావరకు మధ్యతరగతి, ఉద్యోగస్తులకు ఉపశమనం లభించిందన్నారు. బడ్జెట్ లో తెలంగాణ పేరును ప్రస్తావించకపోతే తెలంగాణకి ఏమీ ఇవ్వనట్లా అని కాంగ్రెస్ మేధావులను ప్రశ్నించారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాలలో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుందని గుర్తు చేశారు. అర్బన్ స్టేట్ గా ఉన్న తెలంగాణకు పదివేల కోట్లు రాబోతున్నాయన్నారు. రాష్ట్రంలో 125 అర్బన్ లోకల్ బాడీస్, అమృత్ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. సామాన్యులే వికసిత్ భారత్ మిషన్ ను ముందుకు తీసుకెళ్లేలా ఈ బడ్జెట్ తోడ్పడుతుందన్నారు. కాంగ్రెస్ ఇప్పటికైనా డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలన్నారు. లేదంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు టి.క్రిష్ణవేణి, రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి ,మహిళ నాయకురాలు స్వప్న, బిజెపి సీనియర్ దేవాదాస్, చిత్తారి కిరణ్, అనిల్, ఢిల్లీవాల క్రిష్ణ, డబ్బిలేటి నరసింహ, పాండు, గాంజ సాయి, శంకర్, మోహన్ రెడ్డి ,పవన్ మండల అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వట్టెం శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ గిరి ప్రదక్షణ


గిరిప్రదక్షిణలో పాల్గొన్న అర్చకులు భక్తులు, గ్రామస్తులు

**బిజినపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త;** రథసప్తమి సందర్భంగా మండలంలోని వట్టెం నారదగిరి శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కొండ చుట్టు గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం రథసప్తమి రోజున గిరి ప్రదక్షణ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు గ్రామస్తులు, ఆలయ కమిటీ అర్చకులు సభ్యులు తెలిపారు. గిరిప్రదక్షిణ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రత్నయ్య, వేణుగోపాల్, సీతారామయ్య, అభ్యుదయ హిందు సేవ సమితి, చైతన్య యువజన సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

### లయన్స్ క్లబ్ డిస్టిక్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు


విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** క్రీడలతోపాటు చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని లయన్స్ క్లబ్ డిస్టిక్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్‌బాబు సూచించారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. మంగళవారం పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జూలూరి రమేష్‌బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చదువుతో జ్ఞానం సంపాదించవచ్చని, ఆ జ్ఞానాన్ని ఇతరులకు పంచే అవకాశం విద్యతోనే వస్తుంద న్నారు. ప్రతి విద్యార్థి క్రీడలతోపాటు చదువులోనూ రాణించి తమ కుటుంబాలకు మంచి పేరు తీసుకురావడంతో పాటు ఉపా ధ్యాయులకు మంచి పేరు తేవాలని రమేష్ బాబు కోరారు. లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు కలిమిచెర్ల రమేష్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో అన్ని వర్గాల ప్రజలకు లయన్స్ క్లబ్ ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులను 150 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి శ్రీనివాస్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్‌కిషన్, సభ్యులు గణేష్, రవిగౌడ్, ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ విడుదల


కొండేరులో లక్ష డప్పులు, వెయ్యి గొంతులు పోస్టర్లను విడుదల చేస్తున దృశ్యం

**ఇటిక్యాల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే లక్ష డప్పులు,వెయ్యి గొంతులు కార్యక్రమానికి సంబంధించి మంగళవారం సాయంత్రంమండల పరిధిలోని కొండేరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు పోతురాజు సోమనాద్రి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే లక్ష డప్పులు, వేయ్యి గొంతులుకార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంద బీచుపల్లి, యోహాన్, తిమ్మప్పగౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.


పంట వివరాలను నమోదు చేస్తున్న దృశ్యం

## పంటల నమోదు తప్పనిసరి

**వెల్దండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** రైతులు పొలాలలో పండిస్తున్న పంటల నమోదు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని శోభారాణి తెలిపారు. మండలంలోని కోట్ర గ్రామంలో మంగళవారం రైతులు వేసిన పంటల నమోదును మండల వ్యవసాయ అధికారి శోభారాణి ఆధ్వర్యంలో డిజిటల్ సర్వే ద్వారా నమోదు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ నమోదు చేసినట్లయితే రైతులు పంటలు విక్రయించే సమయంలో మద్దతు ధర లభించడంతోపాటు అకాల నష్టం జరిగిన రైతుకు కొంత నష్ట పరిహారం అందే అవకాశం ఉంది. మండలంలో ఏపంటలు సాగు చేస్తున్నారనే విషయం కూడా తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు తదితరులు ఉన్నారు.

## వీపనగండ్ల మండలానికి రెండు కోట్ల 27 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు

**వీపనగండ్ల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** ఎస్సీ సబ్ ప్లాన్ కింద వీపనగండ్ల మండలానికి రెండు కోట్ల 27 లక్షల రూపాయలు డ్రైనేజీ సిసి రోడ్ల కోసం మంజూరు అయినట్లు వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదాల బీరయ్య యాదవ్,సంగినేనిపల్లి మాజీ ఎంపీటీసీ ఇంద్రకంటి వెంకటేష్ ,రవీందర్ రెడ్డి, మహేష్ నాయుడు తెలిపారు. కనెక్టివ్ రూరల్ రోడ్స్ (సి.ఆర్.ఆర్) గ్రామాల అభివృద్ధి కోసం 14గ్రామపంచాయతీలకు డ్రైనేజీ సిసిరోడ్లకు మంజూరు చేసినటువంటి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో మంజూరి జరిగినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. వివిధ గ్రామాలకు మంజూరు అయినటువంటి నిధులు వీపనగండ్ల డ్రైనేజీ సిసి రోడ్ల కోసం 25లక్షలు ,తూముకుంట 20 లక్షలు ,బొల్లారం 20 లక్షలు ,గోపాలదిన్నె 20 లక్షలు ,గోవర్ధనగిరి 15 లక్షలు, కల్వరాళ్ల 26 లక్షలు,పుల్గర్ 40లక్షలు ,రంగవరం 4లక్షలు ,సంపత్‌రావుపల్లి 15లక్షలు,సంగినేనిపల్లి20 లక్షలు, వల్లభాపురం 22 లక్షలు ,మంజూరి అయినట్లు వారు తెలిపారు. అయితే ఈ రోడ్లు కనెక్టివ్ రూరల్ రోడ్స్ ఫండ్స్ ద్వారా నిధులు మంజూరు కావడం జరిగిందని వీటిని ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు.

## క్యాన్సర్ డే సందర్భంగా జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఆసుపత్రితో పాటు, చిల్డ్రన్స్ ఆసుపత్రిలో గల క్యాన్సర్ రోగులకు పళ్ళను పంపిణీ చేశారు. శ్రీసాయి జూనియర్ కళాశాలలో స్త్రీ వైద్యనిపుణుల బృందం క్యాన్సర్ల పట్ల విద్యార్థినులకు తగు సూచనలు, సలహాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అనంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంచాలా అభినందనీయమని కళా శాల యాజమాన్యం వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డా. వై.మల్లికార్జున్,ప్రధాన కార్యదర్శి డా.ఎం.ప్రసాద్ శెట్టి,కోశాధికారి డా.గీత, డా.ఆదిత్య గౌడ్, డా. పద్మకళ,డా.దీపికాశెట్టి, డా.సౌజన్య,డా.అక్షిత, డా. యామినితో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సమరానికి సన్నద్ధం

- రసవత్తరంగా మారనున్న స్థానిక ఎన్నికలు
- సమరానికి సై అంటున్న అధికార, ప్రతిపక్ష నాయకులు
- ప్రతిపక్షం కంటే అధికార పక్షంలోనే పోటీ ఎక్కువ
- జీపీలు, మండల, జిల్లా పరిషత్తులకంటే ముందుగా నగరపాలికల ఎన్నికలు?
- జనవరి 26తో ముగిసిన మున్సిపాలిటీల పదవీకాలం




**భూత్పూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** సర్పంచుల పదవీకాలం ముగిసి ఏడాది,ఎంపీటీసీల పదవీకాలం ముగిసి ఆర్నెళ్లు,మున్సిపాలిటీల పదవీ కాలం గత నెల 26తో ముగియడంతో స్థానిక సమరానికి నాయకులు సన్నద్ధమౌతున్నారు.స్థానికంలో పోటీ చేయాలనుకున్న ఆయా పార్టీల ఆశావహుల సంఖ్య నానాటికి పెరిగిపోతోంది.ఈసారి జరిగే స్థానిక ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.పదేళ్ల కాలంపాటు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత వచ్చే తొలి ఎన్నికలు స్థానిక ఎన్నికలు కావడంతో ఈసారి జరిగే స్థానిక ఎన్నికలు చాలా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.ఈ సారి స్థానిక ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కంటే అధికార పార్టీ కాంగ్రెస్‌లో నాయకుల్లో స్పర్ధ అధికంగా ఉండవచ్చనే ఊహాగానాలు వినవస్తున్నాయి.పదేళ్ల పాటు పార్టీనంటిపెట్టుకుని ఉంటూ జెండాలు మోసి రాష్ట్రంలోపార్టీని గెలిపించుకున్నకాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు స్థానిక ఎన్నికల్లో పార్టీ అండదండలతో స్థానికంలో విజయం సాధించి అధికారం చేజిక్కించుకోవాలని అధికార పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉవ్విళ్లూరుతున్నారు.గెలుపే లక్ష్యంగా అధికార పార్టీ కాంగ్రెస్ గెలుపు గుర్రాల వేటలో ఉన్నట్లు తెలుస్తోంది.అయితే కాంగ్రెస్ అధికారం చేపట్టాక సీఎం రేవంత రెడ్డి రాష్ట్రంలో ప్రజాపాలన పేరిట బీసీ కుల గణన చేపట్టిన నేపథ్యంలో,ఆ కులగణన ఓ కొలిక్కి రాకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యంగా సర్పంచి,ఎంపిటీసీ ఎన్నికలు కాస్త ఆలస్యం కావచ్చనే నేపథ్యంలో అందిరి దృష్టి మున్సిపాలిటీల వైపు పడింది.మున్సిపాలిటీ ఎన్నికలకు కులగణన పరిగణనలోకి లేక పోవడంతో మున్సిపాలిటీ ఎన్నికలే ముందుగా జరుగొచ్చని పలువురు భావిస్తున్నారు.నగరపాలికల పదవీకాలం గత నెల 26తో ముగియ డంతో అందిరి దృష్టి ఇక మున్సిపాలిటీలపైనే ఉంది.చాలా వరకు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్‌కు చెందిన చైర్మన్లే ఉండడంతో తమగెలుపు సునాయాసం అనేభావనలో బీఆర్ఎస్ నేతలు,స్థానిక ప్రజాప్రతి నిధులు ఉన్నారు.ఇక అధికార పార్టీ కాంగ్రెస్ మాత్రం గత ఏడాది విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని అదే విజయ పరంపర ఈ ఏడాది జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కొనసాగించాలనే ధీమాలో ఉంది.

## కరాటే పోటోల్లో విద్యార్థుల ప్రతిభ


పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**బిజినేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో బాలికల షాటోకాన్ కరాటే పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన లట్టుపల్లి పాఠశాల విద్యార్థులను మంగళవారం ఉపాధ్యాయులు కరాటే మాస్టర్ పరుశ రాములు అభినందించారు. తోటి విద్యార్థులు పతకాలు సాధించిన విద్యార్థుల నుంచి స్ఫూర్తి పొంది ఆటల్లో, చదువుల్లో ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. పతకాలు సాధించిన విద్యార్థులు రిషిత, స్ఫూర్తి, లక్ష్మిలను ఘనంగా సన్మానించి అభినందించారు.

## రాజుల ఆశిరెడ్డి జన్మదిన వేడుకలు

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గ ముద్దుబిడ్డ బారాసా సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి జన్మదిన వేడుకలు తన నివాసంలో అభిమానులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు, మొదటగా పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వారి నివాసంలో కేక్ కట్ చేసి శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కేటీఆర్ యువసేన మక్తల్ నియోజకవర్గంసోషల్ మీడియాకన్వీనర్ నరసింహనాయుడు పుష్పగుచ్చం,శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో మక్తల్ టౌన్ పార్టీ టౌన్ అధ్యక్షులు జె.చిన్నహన్మంతు, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఎండీ అన్వర్ హుసేన్, విష్ణువర్ధన్ రెడ్డి, బారసా పార్టీ సీనియర్ నాయకులు జుట్లశంకర్, కేటీఆర్ యువసేన సోషల్ మీడియా అధ్యక్షుడు యన్.బి నాయుడు, బారసా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు


గోల్డ్, సిల్వర్ కాయిన్స్ సాధించిన విద్యార్థులు

**అడ్డాకుల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :** జడ్చర్లలో జరిగిన 21వ నేషనల్ లెవెల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలో వివిధ స్కూల్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ఓవరాల్ ఛాంపియన్స్‌గా వెల్టూరు లీడర్స్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు కరాటే మాస్టర్ నబి ఆధ్వర్యంలో 11 మంది విద్యార్థులు గోల్డ్ కాయిన్స్ 7మంది విద్యార్థులు సిల్వర్ కాయిన్స్ గెలుపొందారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు ప్రిన్సిపల్ వెంకటేష్ కరాటే మాస్టర్ నబిని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పోటీలలో మరింత ఉత్సాహంతో పాల్గొనేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ నబి హరీష్ యాదవ్ ప్రిన్సిపల్ వెంకటేష్, కరస్పాండెంట్ విష్ణువర్ధన్ సాగర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు గౌరవిస్తూ వర్గీకరణ అమలు చేయాలి


పాలెంలో పాదయాత్రగా వెళ్తున్న వినయ్‌కి సంఘీభావం తెలుపుతున్న ఎమార్పీఎస్ నాయకులు

**బిజినేపల్లి, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకుడు కరిగళ్ల సుదర్శన్ కోరారు. ఎంపీడీవో ఆవరణలో మంగళవారం లక్షల డప్పులు, వేల గొంతుకల సాంస్కృతిక సభ వాల్ పోస్టర్లు విడుదల చేశారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. ఈనెల 7న హైదరాబాద్ లో నిర్వహించనున్న సమావేశానికి గగ్గలపల్లి గ్రామానికి చెందిన వినయ్ పాదయాత్రగా వెళ్తూ అంబేద్కర్‌చౌరస్తాలోని పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పాదయాత్రగా వెళ్తున్న వినయ్‌కి మండల ఎమార్పీఎస్ నాయకులు కరికళ్ల దశరథం, బీఎస్పీ మండల అధ్యక్షుడు పానుగంటి రామచందర్, దళిత జర్నలిస్ట్‌ఫోరం సభ్యులు కరిగళ్ల సుదర్శన్, బంగారయ్య, నరసింహ, మహేష్,కళాకారులు విజయ్ కాంత్, దప్పు లక్ష్మణ్, శివకుమార్ ఉన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం


బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** వెల్దండ మండలం అజిలాపురం గ్రామపంచాయతీలో గల అంతిరెడ్డిపల్లిగ్రామంలోఘనంగా బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించిన బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గ్రామస్తులు, మహిళలు తమ తమ ఇండ్ల నుండి బిందెల ద్వారా మంచినీరు తీసుకొచ్చి బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణలు చేసి బొడ్రాయిపై నీళ్లు పోసి తమ మొక్కలను చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామ నాయకులు కరుణాకర్ రెడ్డితో పాటు గ్రామస్తులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ తల్లి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు జంగిల్ నిరంజన్,తిరుపతిరెడ్డి, జంగిల్ ఆనంద్, కిష్టాలు,మహేష్, రాజు, భరత్‌గౌడ్, డేవిడ్, మల్లేష్‌గౌడ్, బాలరాజ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## అడిషనల్ ఎస్పీని అభినందించిన జిల్లా ఎస్పీ


అడిషనల్ ఎస్పీని అభినందిస్తున్న ఎస్పీ

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లాలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన మూడవ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్2025లో భాగంగా నారాయణపేట జిల్లా నుండి అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హూల్ హక్ పాల్గొని లాన్ టెన్నిస్ సింగిల్స్‌లో గోల్డ్ మెడల్, డబుల్స్‌లో బ్రౌన్ మెడల్, టీమ్ ఈవెంట్‌లో బ్రౌన్ మెడల్ గెలుపొందడం జరిగింది, అలాగే జిల్లా నుండి మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణి లాంగ్ జంప్ లో బ్రౌన్ మెడల్ రావడంజరిగింది ఇద్దరినీ ఎస్పీ అభినందించారు. మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఎస్పీ అడిషనల్ ఎస్పీకి మెడల్స్ ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడాకారుల విజయాలు పోలీస్ శాఖలో స్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్య పాత్ర వహిస్తాయని క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని క్రీడా స్ఫూర్తి, పోలీసుల మధ్య ఐక్యతను పెంపొందించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులు తమ కృషి పట్టుదలతో సాధించిన విజయాలు పోలీస్ శాఖకు గర్వకారణమని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎస్పీ తెలిపారు.

## ఇటిక్యాల నూతన తహసీల్దారుగా భద్రప్ప బాధ్యతలు

**ఇటిక్యాల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలో పనిచేస్తున్న 9 మంది తహసీల్దారులను జిల్లా రెవిన్యూ జాయింట్ కలెక్టర్ లక్ష్మీనారాయణ బదిలీ చేశారు. బదిలీలలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో ఏవోగా పనిచేసిన భద్రప్పను ఇటిక్యాల మండల తహసీల్దారుగా బదిలీ చేయగా ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అలాగే ఇటిక్యాల మండలం తాహసిల్దారుగా పనిచేసిన నరేందర్ కలెక్టర్ కార్యాలయ ఏవోగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆర్ఐలు, సిబ్బంది తదితరులు ఇద్దరికీ శాలువా పూలమాలతో సన్మానించారు. అంతేకాక జిల్లాలోని తహసిల్దార్ కార్యాలయాలలో ధరణి ఆపరేటర్లుగా పని చేస్తున్న 11 మందిని అలాగే జిల్లాలోని తాహ సిల్దార్ కార్యాలయాలలో కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న 9 మందిని కూడా ఆయా మండలాలలకు బదిలీలు చేపట్టారు.

## ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు అందజేత


ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల చెక్కును అందించిన కుటుంబ సభ్యులు

**బిజినేపల్లి, ఫిబ్రవరి4 ప్రభాత వార్త:** శ్రీఆనందగిరి కొండపై వెలసిన లక్ష్మి గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి బిజినే పల్లి వాస్తవ్యులు బీసం సుమిత్ర భాయి మల్లస్వామి దంపతులు లక్ష వెయ్యి నూటపద హార్లు నగదు అందించారు. రథ సప్తమి సందర్భంగా బీసం శ్రీనివాసులు, నర్సింగరావు, రవీందర్, హరినాథ్ చేతుల మీదుగా చెక్కును అందించారు. ఆలయ అభివృద్ధికి నగదు అందించిన కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు వేదమంత్రాలు చారణ మధ్య ఆశీర్వదించిసత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులుకర్నాటి తిరుపతయ్య ,అంతటి రాజేందర్‌గౌడ్, హరి కిషన్ కుటుంబ సభ్యులు బీసం భూపాల్, బీసం గోపాల్ ఉన్నారు.

## జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఆసుపత్రితో పాటు, చిల్డ్రన్స్ ఆసుపత్రిలో గల క్యాన్సర్ రోగులకు పళ్ళను పంపిణీ చేశారు. శ్రీసాయి జూనియర్ కళాశాలలో స్త్రీ వైద్యనిపుణుల బృందం క్యాన్సర్ల పట్ల విద్యార్థినులకు తగు సూచనలు, సలహాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అనంతరంఅవగాహన కార్యక్రమాలు నిర్వహించడంచాలా అభినందనీయమని కళాశాల యాజమాన్యం వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డా. వై.మల్లికార్జున్,ప్రధాన కార్యదర్శి డా.ఎం.ప్రసాద్ శెట్టి,కోశాధికారి డా.గీత, డా.ఆదిత్య గౌడ్, డా. పద్మకళ,డా.దీపికాశెట్టి, డా.సౌజన్య,డా.అక్షిత, డా. యామినితో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలను పరిష్కరిస్తా

■ భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్



మాట్లాడుతున్న రాజ్‌కుమార్

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సమస్యలను తనవంతుగా పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం కోటకొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా మరుగుదొడ్లు, వాటర్ సమస్య,విద్యుత్ లాంటి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శైలజ, డా. ప్రతిభా భారతి,ఎంపీహెచ్ఈవో అశోక్ కుమార్, వైద్య సిబ్బంది అనంతరం వైద్య సిబ్బంది భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఫార్మసిస్ట్ వెంకటేష్,ల్యాబ్ టెక్నీషియన్ దశరథ్ తో బాటు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ ద్వారా విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు



**వీపనగండ్ల ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** కల్వరాల గ్రామ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోవిద్యార్థిని, విద్యార్థులకు పదవ తరగతి అయిపోయిన పై చదువులు ఏవి చదివితే అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా టూరిజం అధికారి కల్వరాల నరసింహ, ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్ దశరథ్ నాయక్, హెచ్ఎం రాజవర్ధనా చార పాల్గొన్నారు. పదవ తరగతి తర్వాత గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు పాలిటెక్నికల్ కోర్సులు ఉన్నతమైన భవిష్యత్తుకు దోహదపడతాయనే భావనతో పాలిటెక్నికల్ కోర్సు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం గ్రామ పదవ తరగతి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెబ్బేర్ మహిళా పాలిటెక్నిక్ ప్రభుత్వ కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకులు కేతావత్ దశరథ నాయక్ పాల్గొని పదవ తరగతి అనంతరం పాలిసెట్ ప్రవేశ పరీక్ష ద్వారా ఏ విధంగా పాలిటెక్నిక్ కళాశాలలో సీట్ పొందాలి. పాలిటెక్నిక్ కోర్సెస్ ద్వారా ఉన్నటువంటి ఉద్యోగ అవకాశాలను వారికి తెలియజేయడం జరిగింది. టెక్నికల్ కోర్సుల ద్వారా విద్యార్థిని, విద్యార్థులు చిన్నవయసులోనే ఉపాధి అవకాశాలు పొందే విధంగా వారికి గైడ్ చేయడం జరిగిందని వారు తెలిపారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చిత్రపటానికి క్షీరాభిషేకం



**ఖిల్లాఘణపురం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను ఆకట్టుకునేలా ఉందని బిజెపి మండల నాయకులు బెంగళూరు ఆశన్న విక్రమ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్ కు మద్దతుగా ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలు రైతులు బలహీనవర్గాల వారికి సమన్యాయం చేకూర్చేలా కేంద్ర బడ్జెట్ ఉందని వారు చెప్పారు. రైతులకు పెద్దపీట వేసిందని అదేవిధంగా 12 లక్షల వరకు ట్యాక్స్ లేకుండా కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా మూడు లక్షల నుండి 5 లక్షల వరకు రైతులకు బ్యాంకుల ద్వారా నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. రైతుల సంక్షేమానికి రెండు కోట్ల 67 లక్షల రూపాయలు బడ్జెట్లో కేటాయించిందని ఇలాంటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేస్తున్నట్లు వాళ్ళు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిబాబు, రవి నాయక్, గోపాల్ రెడ్డి, కోట్ల వెంకటేష్, రాష్ట్ర నవీన్, గోపి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో పన్ను వసూళ్లను వేగవంతం చేయాలి

■ పన్నులు కట్టని వారికి తక్షణమే నోటీసులు ఇవ్వాలి

■ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి


మున్సిపాలిటీ సిబ్బందితో సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో ప్రాపర్టీ టాక్స్,వాటర్ టాక్స్ వసూళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభి ఆదేశించారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్‌తో కలిసి వార్డ్అధికారులు, బిల్ కలెక్టర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ప్రాపర్టీ టాక్స్ వసూలు వేగవంతం చేయాలన్నారు. పన్నులు కట్టని వారికి తక్షణం నోటీసులు ఇవ్వాలని, అంతేకాకుండా పోస్టు ద్వారా నోటీసులు పంపాలని ఆదేశించారు. వాటితో పాటు నీటి కులాయి పన్ను వసూలు కూడా వేగవంతం చేయాలన్నారు. నోటీసులతో పాటు వాట్సాప్‌ల ద్వారా మెసేజ్‌లు కూడా పంపించాలని, సూచించారు. మొండి బకాయిలు ఏవైతే ఉన్నాయో వాటిని ముందుగా వసూలు చేయాలని సూచించారు. నోటీసులు ఇచ్చిన వినని వారి ప్రాపర్టీపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాపర్టీస్ కొత్తగా అసెస్మెంట్ చేయాల్సినవి ఏవైనా ఉంటే కమీషనర్ దృష్టికి తీసుకురావాలన్నారు. టాక్స్ వసూళ్లు, అసెస్మెంట్ జనరేట్ చేయడంపై కొత్త వార్డ్ అధికారులకు ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు. ప్రతి రోజు వార్డ్ అధికారులు డోర్ టూ డోర్ వెళ్లి ప్రాపర్టీ, వాటర్ టాక్స్ వసూళ్లు చేయాలన్నారు. వసూళ్లకు ప్రతి రోజు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. ఇంటింటికి వెళ్ళినపుడు రెవిజన్ పిటిషన్స్ కి కూడా అవకాశం ఉందని యజమానులకు తెలియజేయాలనీ సూచించారు. ఈ రెండు నెలల్లో నిర్దేశించిన లక్ష్యం మేరకు ట్యాక్స్ వసూలు చేయాలన్నారు. ప్రాపర్టీ టాక్స్, నీటి కులాయి టాక్స్ వసూలు గురించిమున్సిపాలిటీ వాహనాల ద్వారా మైక్ లో అనౌన్స్‌మెంట్ కూడా చేయాలన్నారు. టాక్స్ వసూళ్ల కోసం బ్లాక్ ల వారీగా ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. కమర్షియల్ వాటిపైన ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అద్దెకిచ్చిన దుకాణాలు ఏమైనా ఉంటే వాటి అద్దెలు కూడా వసూలు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ కలెక్షన్స్ కూడా పెంచాలని సూచించారు. ఈ విషయంలో సీరియస్ గా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు,మున్సిపల్ అధికారులు,వార్డ్ అధికారులు, బిల్ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రాజకీయ పార్టీలు బూతు స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలి : జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు బూతు స్థాయి ఏజెంట్లనునియమించుకొని అట్టి జాబితా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోపాల్‌పేట మండల పరిధిలోని జింకల బీడు తాండ గెజిట్‌లో ఘనపూర్ మండల పరిధిలోనిగా పేర్కొనబడగా, దానిని తిరిగి గోపాల్‌పేట మండలంగా సవరించడం జరిగిందని పార్టీ ప్రతినిధులదృష్టికి తెచ్చారు. అదేవిధంగా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో 12వార్డులుగా గెజిట్ సవరించడం జరిగిందని చెప్పారు. ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఎలక్ట్రోల్ రోల్స్ పంపిణీ చేశామని అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సూచించాలని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు బూతు స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని, మ్యాపింగ్ చేయడంలో సహకరించాలని సూచించారు. అదేవిధంగా తమపార్టీ నుంచి పోటీ చేసే వారి పేర్లు సంబంధిత ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో ముందుగానే సరి చూసుకోవాలని సూచించారు.జిల్లాలో 15 మండలాలు, 268 గ్రామపంచాయతీలు ఉన్నాయని, 133 ఎంపీటీసీ స్థానాలు, 15 జడ్పిటిసి స్థానాలు ఉన్నాయని చెప్పారు. జిల్లాలో మొత్తం 2436 వార్డులు ఉన్నాయని,మొత్తం 3,86,621ఓటర్లు ఉండగా 1,92, 465 పురుషులు, 1,94,152 స్త్రీలు,నలుగురు ఇతరులు ఉన్నట్లు ఓటరు జాబితా వివరాలు వెల్లడించారు.

**ఆర్ఓలు, ఏఆర్ఓలను గుర్తించాలి...**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓలు, ఏఆర్ఓలు గుర్తించి ఎన్ని కలకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అనంతరం కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం అయ్యారు. ఎన్నికల కోసం ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వివిధ బృందాలకు సంబంధించిన సిబ్బంది జాబితాను తయారు చేయాలన్నారు.ఆర్ఓలు ఏఆర్ఓలను గుర్తించి వారికి ట్రైనింగ్ ఇవ్వాలని చెప్పారు. అనంతరం ప్రిసైడింగ్ అధికా రులకు కూడా శిక్షణ ఇవ్వవలసి ఉంటుందని చెప్పారు. ఈ సమా వేశంలో జడ్పీసీఈఓ యాదయ్య, డిపిఓసురేష్, డిఆర్డిఓ ఉమా దేవి, ఏఓ భాను ప్రకాష్, తహశీల్దార్లు కిషన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుంచి రాజేంద్రప్రసాద్, బీఆర్ఎస్ నుంచి గట్టు యాదవ్, జమీల్, బిజెపి నుంచి కుమారస్వామి, సిపిఐ ఎం నుంచి పుట్ట ఆంజనేయులు, ఎంఐఎం నుంచి రహీం తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ స్వచ్ఛంద సంస్థలో, సేవా కార్యక్రమాల్లో అగ్రగామిగా నిలిచింది

**అంతర్జాతీయ వైస్ ప్రెసిడెంట్ అడ్మినిస్ట్రేటివ్ విశ్వనాథమ్ నాగేష్**



మాట్లాడుతున్న అంతర్జాతీయ వైస్ ప్రెసిడెంట్ అడ్మినిస్ట్రేటివ్ విశ్వనాథమ్ నాగేష్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వాసవి క్లబ్ సేవా భవన్‌లో 2025 సంవత్సరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షులు విశ్వనాథమ్ నాగేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవిక్లబ్, ఆర్యవైశ్యులకు, ఆర్య వైశ్యయేతరలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో స్వచ్ఛంద సేవా సంస్థలో అగ్రగామిగా నిలిచి అవార్డు అందుకున్నారు. అనంతరం నూతన కల్వకుర్తి వాసవి క్లబ్ అధ్యక్షులుగా బాదం రాఘవేందర్, ప్రధాన కార్యదర్శిగా నీల కోటేష్, కోశాధికారిగా రవిలు, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా బాదం ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా స్రవంతి, కోశాధికారిగా కల్పనలచే ప్రమాణ స్వీకారం జిల్లా 108వీ గవర్నర్ మిడిదొడ్డి రాధాకృష్ణ చేయించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథి ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథమ్ నాగేష్‌లు మాటా ్లడుతూ క్లబ్‌కు విస్తృత సేవలు అందించి క్లబ్‌ను ఉన్నత స్థాయిలో ఉంచి పలు అవార్డులు అందుకోవాలని నూతన కార్యవర్గానికి సూచించారు. కార్యక్రమంలో సినియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు, కల్వ హరికృష్ణ, బచ్చురామకృష్ణ, మిడిదొడ్డి రాధాకృష్ణ, కలిమిచెర్ల రమేష్, కోదండరాములు, కండె కృష్ణ, పోల చంద్రమోళి, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు వాస శేఖర్, ఆవోపా అధ్యక్షుడు సతీష్ గుప్త, వెంకటేశ్వర దేవాలయం చైర్మన్ కల్వ మనోహర్,మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండురు కృష్ణయ్య, మహిళ సంఘం, యువజన సంఘం అధ్యక్షులు గోవిందు మౌనిక, సంబు తరుణ్,ఆర్యవైశ్య అనుబంధసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్స్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ ఆర్యవైశ్య ప్రతినిధులు అవోపా ప్రతినిధులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గాన్ని శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆత్మ విశ్వాసంతో చదవాలి

**జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయకర్త అశ్విని చంద్రశేఖర్**


స్టడీ మెటీరియల్ అందజేస్తున్న సంస్థ సభ్యులు

**దేవరకద్ర, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్రశేఖర్ అన్నారు. సాత్విక మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మల్లేష్ ఆధ్వర్యంలో మంగళవారం దేవరకద్ర లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువు తున్న విద్యార్థులకు గణితం, సాంఘికశాస్త్రం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం లకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు.సాత్విక మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీకారం ఫౌండేషన్ చైర్మన్ కె.శశిబాబు, సాత్విక మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బొడ్డు మల్లేష్, బాలికల ఉన్నత పాఠశాల జిహెచ్ఎం నాగేంద్రమ్మ, బాలుర ఉన్నత పాఠశాల జి హెచ్ఎం రామలింగం ఉపాధ్యాయులు పరమేశ్వరి, మాధురి,నాగేశ్వర్ రెడ్డి, పాల్ సుధాకర్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోనీటి ఎద్దడి లేకుండా చర్యలు

**ఎంపీడీవో జయరాం నాయక్**

**నవాబుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా వచ్చే వేసవికాలం సమయానికి తాగునీటి సమస్యలు లేకుండా ప్రతి గ్రామంలో మండల అధికారుల పర్యవేక్షణలో సమస్యలపై మండల అధికారులు, మిషన్ భగీరథ అధికారుల సమక్షంలో పర్యవేక్షణ నిర్వహించారు. ముందుగా కూచూరు గ్రామపంచాయతీలోని నర్సరీని పరిశీలించి మొక్కల ఎదుగుదల వాటి సంరక్షణ విషయాలను కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. అనంతరంహనుమసానిపల్లి, కూచూరు, దొడ్డి పల్లి, గ్రామపంచాయతీలలో గ్రామస్తుల సమక్షంలో నీటి సమస్యలను తెలుసుకొని సమస్యలను పరిష్కరించేలా పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తుల సమక్షంలో పరిశీలించేలా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ బద్రునాయక్, ఏపీవో జ్యోతి, మిషన్ భగీరథ ఏఈ షఫీ మహేష్, పంచాయతీ కార్యదర్శులు విజయలక్ష్మిలతోపాటు గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.


తాగునీటి బోరును పరిశీలిస్తున్న అధికారులు

## అట్టహాసంగా ఈదమ్మ షిడే ఉత్సవం


జాతరలో షిడే(రథోత్సవం) లాగుతున్న భక్తులు

**పాన్‌గల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో వెలసిన ఈదమ్మ తల్లి జాతర షిడే (రథోత్సవం) ఉత్సవాలు మంగళవారం సాయంకాలం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు రాష్ట్ర ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ,తనయుడు జూపల్లి అరుణ్‌రావు ,తహశీల్దార్ సత్యనారాయణ రెడ్డి ,ఎంపీడీఓ గోవిందరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మవారికి జూపల్లి అరుణ్ పట్టు వస్త్రాలు సమర్పించారు. జాతర ఉత్సవాలకు ఉమ్మడి జిల్లాలోని భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని నవీన్ సమర్పించారు.ఉదయం నుంచి అమ్మవారికి మొక్కులు చెల్లించేందుకు భక్తులు భారీగా పోటెత్తారు. జాతరలో భక్తులకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు సౌకర్యాలు కల్పించారు.జాతరలో అవాంఛనీయ సంఘటన జరగకుండా డి.ఎస్.పి వెంకటేశ్వరరావు సీఐ కృష్ణ ఆధ్వర్యంలో ఐదుగురు ఎస్సైలు 70 మంది పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.పార్కింగ్ సమస్యను తలెత్తకుండా ఎక్కడికక్కడ భక్తులకు సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో నాయకులు రాము యాదవ్, బ్రహ్మయ్య ,పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా రథోత్సవం



**మక్తల్, ఫిబ్రవరి 4 ప్రభాత వార్త:** మక్తల్ మండలంలోని కర్నిలో వెలసిన శ్రీ గుంటి రంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం రథోత్సవం కన్నుల పండువగా సాగింది. అశేషమైన భక్తజన జయ జయ ద్వానాల మధ్య ఆలయ ఆవరణలో శాస్త్రోక్తంగా పూజ లు నిర్వహించి రథాన్ని ముందుకు లాగారు. అంతకు ముందు ఆలయంలో స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించి భక్తులకు అన్నదానం చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలితమ్మ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొనిప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు ఎద్దుల బండి గిరిక పోటీలు, సాయంత్రం 6 గంటలకు పాలవుట్ల ఉత్సవం నిర్వహించనున్నారు.

## ఆలయంలో అన్నదానం

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** రథసప్తమి సందర్భంగా దామరగిద్ద మండలం క్యాతన్‌పల్లి గ్రామం వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం దేశాయిపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి శివస్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు. అంతకుముందుఆలయంలో ప్రత్యేకపూజ కార్యక్రమాలు కొనసాగాయి. ఆలయంలో జరిగిన శివ స్వాముల పూజలకు శివస్వాములతో పాటు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

**మద్దూర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జరిగింది. ఎస్సై విజయ్ కుమార్ కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కొమ్మూర్ గ్రామానికి చెందిన మారుతిగౌడ్‌కి చెందిన ట్రాక్టర్ సోమవారం రోజు అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను మధ్యలో పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అన్నాసాగర్‌లో హెల్త్ క్యాంప్

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం అన్నాసాగర్ గ్రామంలో మహిళభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, మహిళ సాధికారత అధ్వర్యంలో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. క్యాంపులో భాగంగా 60 మందికి పైగా గ్రామంలో బి.పి, షుగర్, హెనిమియ వివిధ రకాల టెస్ట్‌లు చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళ సాధికారికత జెండర్ స్పెషలిస్ట్ అనిత,నరసింహ, సిఎస్ సిటిమ్ గ్రామ యువకులు మోహన్ రాజ్, మాజీ సర్పంచ్ రాముల్, కిష్టప్ప, మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** రథ సప్తమి సందర్భంగా నారాయణపేటపట్టణంలోని బారంబావి సమీపంలోని శివాలయంలో లింగు, వెంకటప్ప స్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి చందన, భస్మ, కుంకుమ,పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం, మహా నైవేద్యం, తీర్థప్రసాద వితరణ నిర్వహించి గురుస్వాములను శాలువలతో సత్కరించారు.గురుస్వాములు ఓంప్రకాష్, చిరువెంకటేష్, గోవింద్, గిరి,శివ, నక్క వెంకటప్ప, హన్మంతు, మల్లప్పతో బాటు తదితర గ్రామాల స్వాములు, మహిళలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

**నవాబుపేట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :** మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జిల్లా కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధించింది. మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల వెంకటేష్ మద్యం తాగి మోటార్ సైకిల్ నడుపుతుండగా నవబుపేట్ కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సై విక్రమ్ డ్రంక్ అండ్‌డ్రైవ్ తనిఖీలు చేస్తుండగా మద్యం తాగి పిచ్చకుంట్ల వెంకటేష్ పట్టుబడ్డాడు.ఎస్సై విక్రం ఆదేశాల మేరకు కోర్టు డ్యూటీ ఆఫీసర్, మహబూబ్‌నగర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శశిధర్ ముందు ప్రవేశపెట్టగా రెండు రోజుల జైలు శిక్ష,రూ. 5 వేల రూపాయల జరిమానా విధించగా రూ.5 వేలు జరిమానా కట్టనందున మరొక రోజు శిక్ష విధించి మొత్తం మూడు రోజులు పిచ్చకుంట్ల వెంకటేష్‌కు జైలు శిక్ష విధించారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

**బిజినేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రం ముందు ఉన్న కల్వర్టును అదుపు తప్పిన బైక్ ఢీకొన్న సంఘటనలో గుడ్ల నర్వ మండలి వెంకటస్వామికి తీవ్ర గాయాలయ్యాయి. వెంకటస్వామి నాగర్ కర్నూల్ నుంచి బైక్‌పై పాలెం వైపు వస్తుండగా అదుపు తప్పిన బైక్ కల్వర్టును ఢీకొట్టి బైక్‌పై నుంచి ఎగిరికల్వర్టులో పడిపోయాడు.స్థానికులు గమనించి వెంకట్ స్వామిని 108 అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రి తరలించి చికిత్సలు అందిస్తున్నారు.

## వ్యక్తికి జైలు శిక్ష

**తెలకపల్లి, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు స్థానిక ఎస్సై నరేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని లింగాల రోడ్లో వాహనాల తనిఖీ చేస్తుండగా కార్వంగా గ్రామానికి చెందిన ఆరిఫ్‌మద్యం తాగి వాహనం నడుపుతుండగా పట్టుబడ్డాడు. పోలీసులు కోర్టులో హాజరు పరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ 2000 రూపాయల జరిమానాతో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు స్థానిక ఎస్సై తెలిపారు.ఎవరైనా నిబంధనలను అధిగమించి మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ నరేష్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**బిజినపల్లి,ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన ఆకుల భాస్కర్ కుటుంబాన్ని పలువురు పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను పిఎసిఎస్ చైర్మన్ నాయనోళ్ల బాలరాజు గౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి పరామర్శించి ఐదువేల చొప్పునఇరువురు రూ.10 వేలుఅందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించిమనోధైర్యాన్ని కల్పించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీటీసీ బాలస్వామి, ఇండ్ల శ్రీనివాస్, దాసరాజు శ్రీనివాసులు ,మంగలి కృష్ణయ్య ,గోపాల్ రెడ్డి సాయి, రిజ్వాన్ , ప్రశాంత్ ,ఆనంద్ రెడ్డి తదితరులు ఉన్నారు.